# నగరంలో మారిన వాతావరణం

**-ఓ వైపు ఎండ..మరో వైపు ఈదురు గాలులతో వడగండ్ల వాన**





**హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. ఉదయం నుంచి ఎండ దంచికొట్టగా..మధ్యాహ్యానికి ఆకాశం చల్లబడింది. నిమిషాల్లోనే వాతావరణం మేఘావృతమైంది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కురిసింది. అమీర్‌పేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్, హిమాయత్‌నగర్, ఎస్ఆర్‌నగర్, అమీర్‌పేట్, మధురానగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, అబిడ్స్,కోఠి బేగంబజార్, బషీర్‌బాగ్, ట్యాంక్‌బండ్, నారాయణగూడ, సికింద్రాబాద్, ప్యాట్నీ, మారేడుపల్లి పరిసరాల్లో ప్రాంతాల్లో వర్షం పడుతోంది. అప్పటివరకు వేసవి ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న హైదరాబాద్ ప్రజలను వాన చినుకులు పలకరించాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. తీవ్ర ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు కాస్తంత ఉపశమనం లభించింది. మణికొండతో పాటు పలు ప్రాంతాల్లో కొద్ది పాటి వర్షానికే రోడ్లు అంత బురదమయంగా మారింది. రోడ్లపై నీరు నిలవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మలక్‌పేట, చంపాపేట్, సరూర్‌నగర్ పరిసర ప్రాంతాల్లోనూ ఈదురు గాలులతో వర్షం పడింది. చంపాపేట్‌లో ఈదురుగాలి రావడంతో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పలు ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. వివిధ పనులపై వెళ్తున్న వాహనదారులను వర్షం కాస్త ఇబ్బంది పెట్టింది. నగరంలోని బేగం బజార్, కోఠి, సుల్తాన్ బజార్, నాంపల్లి, లిబర్టీ, ట్యాంక్‌బండ్ తదితర రోడ్లపై వాన నీరుతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు. రాగాల మూడు రోజుల్లో తెలంగాణలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

# హైదరాబాద్ వార్త

# మోటార్ ఫ్రీ డ్రైవ్ ప్రారంభం

**-నీటి వృధాను నియంత్రించేందుకు చర్యలు**
**-నీటి సరఫరా సమయంలో మాదాపూర్‌లో పర్యటించిన ఎండి**
**-సరఫరాలో లో ప్రెషర్ సమస్యను తగ్గించడానికి కసరత్తు**
**-మొదటి రోజే 64 అక్రమ మోటార్లు స్వాధీనం..**
**84మందికి పెనాల్టీ విధింపు**



**హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** నగరంలో అక్రమ మోటార్ వాడకాన్ని అరికట్టడానికి, నీటి వృథాను నివారించడానికి జలమండలి మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్‌ను ప్రారంభం అయింది. ప్రధానంగా లో ప్రెజర్ ఉన్న ప్రాంతాలు, మోటార్ల వాడకం ఎక్కువగా ఉన్న కాలనీలలో ఈ డ్రైవ్‌లో బాగంగా ఎండి నుంచి క్షేత్ర స్థాయిలో సిబ్బందితో కలిసి పాల్గొని కొన్ని ప్రాంతాల్లో మోటార్లు సీజ్ చేశారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండి అశోక్ రెడ్డి విజిలెన్స్, స్థానిక అధికారులతో కలిసి మాదాపూర్‌లోని కాకతీయ హిల్స్‌లో నీటి సరఫరా సమయంలో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. కొంతమంది అపార్ట్‌మెంట్ వాసులతో ముచ్చటించిన ఎండి దాదాపు 150 కిలో మీటర్ల నుంచి పెద్ద పంపులు, భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని, వెయ్యి లీటర్లకు శుద్ధి చెయ్యడానికి రూ.50 వరకు ఖర్చు చేసి తాగునీరు సరఫరా చేస్తున్నామని, అలాంటి నీటిని మొక్కలకు, ఫ్లోర్, వాహనాలను కడగడానికి వినియోగించకూడదని అన్నారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ జలమండలి సుదూర ప్రాంతాల నుంచి నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తోందని, అందుకే నీటిని వృథా చేయకుండా వాటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని కోరారు.

ఇప్పటికే నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోగా కొన్ని ప్రాంతాల్లో ట్యాంకర్లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. రానున్నరోజులలో నీటికి ఇబ్బంది అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు తాగునీటికై సరఫరా చేసే శుద్ధమైన నీటిని గార్డెనింగ్, నిర్మాణం తదితర అవసారకు వృథా చేయకూడని విజ్ఞప్తి చేసారు. అలాగే నల్లలకు మోటార్లు బిగించి నీటిని తోడితే మిగితా వినియోగదారులకు లో ప్రెషర్‌తో నీటి సరఫరా కావడంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అలాగే నీటి సరఫరా అవరాలకు సరిపోక ట్యాంకర్ బుక్ చేస్తున్నారని, దీంతో ట్యాంకర్ డిమాండ్ పెరుగుతున్నట్లు చెప్పారు. అందుకే ఈ డ్రైవ్ చేపట్టినట్టు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ డ్రైవ్ జలమండలి పరిధిలోని అన్ని డివిజన్ ప్రాంతాల్లో నిర్వహిస్తామన్నారు. ఈడి డైరెక్టర్ నుంచి కిందిస్థాయి లైన్‌మెన్ వరకు పాల్గొని అక్రమ మోటార్లను సీజ్ చేసి నీటి వృధా అరికట్టాలని సూచించారు. అంతకు ముందు ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ వాసులు జలమండలి పైపులైనుకు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి జలమండలి విజిలెన్స్ సిబ్బంది మోటార్లు సీజ్ చేసారు. మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్‌లో మొదటి రోజు ఇప్పటివరకు అన్ని డివిజన్ లలో కలిపి మొత్తం 64 మోటార్లను సీజ్ చేయగా 84 మంది వినియోగదారులకు అక్రమంగా మోటార్లు ఉపయోగించినందుకు.. నీటి వృథా చేసినందుకు పెనాల్టీ విధించారు. అత్యధికంగా ఓ అండ్ ఎమ్ డివిజన్ లో 6 ఎస్ఆర్ నగర్ పరిధిలో 25 మోటార్లు సీజ్ చేసి పెనాల్టీ వేశారు.

**నల్లా మోటర్ బిగించడం చట్టరీత్యా నేరం..**

మహా నగరానికి తాగు నీరు అందించేందుకు ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి సుదూర ప్రాంతాల నుంచి పైపు లైన్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తోంది. అందరికి నీరు సమపాళ్లలో పంపిణీ కావాలి.కానీ కొన్ని ప్రాంతాల్లో వినియోగదారులు తమ నల్లాలకు అక్రమంగా మోటార్లు అమర్చి నీటిని తోడుతున్నారు. ఇది చట్టరీత్యా నేరం. కొందరివల్ల మిగిలిన వినియోగదారులకు లోప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతోంది. ఎవరైనా వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే వారిపై జలమండలి నిబంధనల ప్రకారం జరిమాన విధించడంతోపాటు మోటార్లు సీజ్ చేస్తారు. ఒకటికి రెండు సార్లు పట్టుబడితే కేసులు నమోదు చేస్తారు. వినియోగదారులు ఎవరూ నల్లాకు మోటార్లు బిగంచకూడదు. ఒకవేళ తక్కువ ప్రెషర్‌తో నీరు సరఫరా అయినా, లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా సంబంధిత మేనేజర్, డిజిఎం, జిఎం అధికారులను సంప్రదించాలని, కస్టమర్ కేర్ నంబర్ 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

# పబ్బులోకి ఫ్రీ ఎంట్రీ

**-లోనికి వెళ్ళాక జేబులు ఖాళీ**
**-పబ్బుల్లో అశ్లీల నృత్యాలు**
**-16 మంది యువతుల అరెస్ట్**
**-పరారీలో ఇద్దరు నిర్వాహకులు**



గ్రీన్‌హిల్స్ కాలనీలోని వైల్డ్‌హార్ట్ పబ్బు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** పబ్బులోకి ఫ్రీ ఎంట్రీ అంటూ ఆఫర్ ఇచ్చి ఆపైన యువతులను ఎరచూపి యువకుల జేబులు ఖాళీ చేస్తున్నారు. ముంబై నుంచి తీసుకువచ్చిన యువతులతో అశ్లీల నృత్యాలు చేయిస్తూ యువకులను ఆకట్టుకొని పెద్ద ఎత్తున మద్యం బిల్లులు చేయించి కస్టమర్ల జేబులకు చిల్లు పెడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పంపుపై పోలీసులు దాడి చేసి 16 మంది యువతులను, ఒక డీజే ఆపరేటర్ను అదుపులోకి తీసుకోగా ఇద్దరు నిర్వాహకులు పరారీ అయ్యారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలోని వైల్డ్ హార్ట్ పబ్బులో చోటు చేసుకుంది. చైతన్యపురి ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 10 గంటల సమయంలో వైల్డ్ హార్ట్ పబ్బులో అసభ్యకరమైన నృత్యాలు చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు పబ్బు పై దాడి చేశారు. ఈ దాడిలో 16 మంది యువతులను, ఒక డీజే ఆపరేటర్ని అదుపులోనికి తీసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. డిజే ఆపరేటర్ తెలిపిన వివరాల ప్రకారం పబ్బు యజమాని రాము యువతులను ఫ్రీ ఎంట్రీ పేరు మీద అమ్మాయిలను ఎంగేజ్ చేసుకుంటాడు. పబ్బుకు ఒంటరిగా వచ్చే యువకులను లక్ష్యంగా చేసుకొని అమ్మాయిలు యువకుడి దగ్గరికి వెళ్లి వాళ్లతో మాటలు కల్పి తర్వాత అసభ్యంగా డాన్సులు చేయమని చెప్పి వాళ్లతో మందు తాగిపించుకొని బిల్లు అధికంగా అయ్యేలా చేసి కస్టమర్లను మోసం చేసే ప్రక్రియలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు ఉల్లంఘిస్తూ అస్లీల కార్యకలాపాలను నిర్వహిస్తున్నరని, సమయానికి మించి పబ్బు నిర్వహణ జరుగుతుందన్నారు. తమ దాడిలో 16 మంది యువతులను, డీజే ఆపరేటర్లు అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. బారు ఓనరు రాము, మేనేజర్ సంతోష్ పరారీలో ఉన్నారన్నారు. జూబ్లీహిల్స్ బంజారాహిల్స్ ప్రాంతంలో కూడా గతంలో యువతులు పబ్బుల్లో కస్టమర్లను ఆకర్షించి పెద్ద మొత్తంలో మద్యం బిల్లులు చేయించేవారు. అదే పద్ధతిలో గ్రీన్ హిల్స్ కాలనీలోని పబ్బులో కూడా అదే పద్ధతిని అనుసరించి కస్టమర్ల జేబులు ఖాళీ చేసే విధంగా మద్యం సేవించినట్లు వేలాది రూపాయల బిల్లులు వేయిస్తున్నారు. అయితే ఓ కస్టమర్ ఫిర్యాదు మేరకే పోలీసుల దాడి జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# మణికొండలో అడ్డగోలుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**- వరుస సెలవులను అనువుగా మార్చుకుంటున్న బిల్డర్లు**



మణికొండ గోగ్రీన్ కాలనీలో 20.ఫీట్ల రోడ్డుకు ఏకంగా జి+5 భవనాన్ని కట్టిన దృశ్యం



మణికొండ పంచవటి కాలనీలో జి+6 భవనాన్ని కడుతున్న దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అడ్డగోలుగా వెలుస్తున్నాయి. బిల్డర్లు మున్సిపల్ నిబంధనలను యధేచ్చగా ఉల్లంఘిస్తూ, జి+5, 6 అంతస్థులను నిర్మించుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారి పట్ల ఉక్కు పాదం మోపే అధికారం ఉన్నా, సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు చేష్టలుడిగి చూస్తుండడం గమనార్హం. కేవలం జి+4 అనుమతితో టౌన్‌ప్లానింగ్ అధికారులను మచ్చిక చేసుకొని రెండు,మూడు ఫ్లోర్లు అదనంగా వేసుకుంటున్నారు. ఇలా నిబంధనలకు పాతరేసి నిర్మించుకుంటున్న భవనాలకు సెట్‌బ్యాక్స్ కూడా వదులడం లేదు. బిల్డర్లు ఇష్టానుసారంగా నిర్మించి, ఇతరులకు అమ్ముకొని బయట పడుతున్నారు. కానీ ఈ అపార్టుమెంట్లలో ఇళ్లు కొన్న ప్రజలు సమస్యలతో సతమతం అవుతున్నారు. మణికొండ మున్సిపాలిటీలోని అల్కాపురి కాలనీ, గోగ్రీన్ కాలనీ, పంచవటి కాలనీలలో మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి వెలిసిన నిర్మాణాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి. గోగ్రీన్ కాలనీలో రెండు భవనాలు 20.ఫీట్ల రోడ్డుకు ఏకంగా జి+5 వరకు నిర్మిస్తున్నా, సంబంధిత మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆపలేకపోతున్నారు. అలాగే పంచవటి కాలనీలో సెట్ బ్యాక్స్ వదులకుండా ఏకంగా జి+6 నిర్మిస్తున్నారు. ఈ భవనానికి కేవలం జి+4 వరకు మాత్రమే అనుమతి ఉంది. అదనంగా 2.అంతస్థులు నిర్మిస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయం. కేవలం టౌన్‌ప్లానింగ్ నిబంధనలను కాపాడేందుకే నియమితులైన అధికారులు, వారి ప్రాథమిక విధులనే మరిచిపోవడం దారుణమైన విషయం. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి, ప్రాథమిక విధులను పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులకు శిక్షణా తరగతులైనా నిర్వహించాలని, లేదంటే వీరికి శిక్షలైనా వేయాలంటూ మణికొండలోని విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు. పట్టపగలే అనుమతులు ఉల్లంఘించి భవన నిర్మాణాలు జరుగుతుంటే టౌన్‌ప్లానింగ్ సిబ్బంది చోద్యం చూస్తున్నారంటూ ఆరోపణలున్నాయి. బిల్ కలెక్టర్లు, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది నిత్యం ఏరియాలో తిరుగుతున్నా వీరికి నెలల తరబడి వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు కంట పడకపోవడం గమనార్హం. ప్రైవేటు సైన్యం కూడా మణికొండ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ విభాగంలో పని చేస్తున్నారని కొంత మంది భవన యజమానులు పేర్కొంటున్నారు. ఈ ప్రైవేటు వ్యక్తులే అనుమతులను ఉల్లంఘించి అదనంగా వెలిసే ప్రతీ ఫ్లోర్‌కు ఇంత అంటూ వసూలు చేస్తూ, వ్యవహారాన్ని చక్కదిద్దుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ కమీషనర్‌గాని, మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు గాని స్పందించి మణికొండలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై, వీటిని చూసీ, చూడనట్లు నటిస్తున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**టిపిఓ వివరణ :** మణికొండ మున్సిపల్ పంచవటి, గోగ్రీన్, అల్కాపురి కాలనీల్లో నిబంధనలు ఉల్లంఘించి వెలుస్తున్న నిర్మాణాల విషయంపై ప్రభాతవార్త టిపిఓ సంతోష్‌సింగ్‌ను వివరణ అడిగితే అక్రమ నిర్మాణాలున్న మాట వాస్తవమేనని తెలిపారు. కొంత మందికి నోటీసులు కూడా ఇచ్చామని, అయినా వినకుండా అదనపు నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. వరుస సెలువులు కూడా బిల్డర్లకు కలిసి వచ్చాయని తెలిపారు. త్వరలోనే ఈ అక్రమ అంతస్థులను కూల్చివేస్తామని టిపిఓ సంతోష్‌సింగ్ వివరించారు.

# నీలోఫర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు

**-ఒకే రోజు నాలుగు ఆపరేషన్‌లు**
**-నలుగురి చిన్నారుల ప్రాణాలు కాపాడిన డాక్టర్లు**
**-ముగ్గురు చిన్నారులు డిశ్చార్జ్**
**-సంతోషం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**



చిన్నారులను డిశ్చార్జ్ చేస్తున్న ఆసుపత్రి డాక్టర్లు

**మెహిదీపట్నం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** నిలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సలు జరిగాయి. నలుగురి పసికందు ప్రాణాలను కాపాడి మంగళవారం డిశ్చార్జ్ చేశారు ఆసుపత్రి వైద్య బృందం. చిన్నపిల్లల ఆసుపత్రిగా పేరొందిన నీలోఫర్ ప్రభుత్వ ఆసుపత్రికి తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వైద్య సేవల కోసం రోగులు వస్తుంటారు. ఎంతో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులకు కూడా తమ వైద్య సేవలను అందిస్తూ ఎంతోమంది పసికందు ప్రాణాలను కాపాడుతున్నారు నీలోఫర్ ఆస్పత్రి వైద్య బృందం. జనగాన్ ప్రైవేటు ఆసుపత్రి నుంచి వచ్చిన వి. అనుష, కరీంనగర్ జిల్లా నుంచి ఎం.డి సల్మా, నల్లగొండ జిల్లా నుంచి వై.నవనీత, నీలోఫర్ ఆసుపత్రికి గత పది రోజుల క్రితం వచ్చి అడ్మిట్ అయినారు. వీరికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు మంగళవారం ఆపరేషన్‌లు నిర్వహించారు. పసికందు ప్రాణాలు క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న ఆసుపత్రి వైద్య బృందం సాహసోపేతమైన ఆపరేషన్ లను నిర్వహించి పసికందు ప్రాణాలను కాపాడారు. ఈ ఆపరేషన్ లో డాక్టర్. ప్రొఫెసర్ నారాయణ పీడియాట్రిక్ సర్జరీ, ప్రొఫెసర్ స్వప్న నేనేటాలజీ హెచ్ ఓ డి, ఆసుపత్రి ఆర్ఎంఓ జ్యోతిలు ఉన్నారు.

**నీలోఫర్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు**

**- ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎన్ రవికుమార్**

నీలోఫర్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఎన్. రవికుమార్ తెలిపారు. గత పది రోజుల క్రితం నీలోఫర్ ఆసుపత్రికి వివిధ జిల్లాల నుంచి క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న రోగులు రావడం జరిగిందని, వారికి మంగళవారం ఆస్పత్రిలో ఆపరేషన్ లు నిర్వహించి నలుగురి పసికందు ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఇలాంటివి అరుదుగా వస్తుంటాయని తెలిపారు. పుట్టిన బేబీకి ఊపిరితిత్తుల లోపలికి పేగులు వస్తే దానిని కంజెంటల్ డయాఫ్రగ్ మటిక్ హెర్నియా అంటారన్నారు. ఇలాంటి పసికందును బ్రతికించడం కొంచెం కష్టమై. దానికి ఉన్న జబ్బు కనుక్కోవడమే చాలా కష్టంగా ఉంటుంది. మొదటి గంటలోనే ఇలాంటి కేసుని స్టెబిలై చేసి 24 గంటల్లోనే ఆపరేషన్ చేయాల్సి ఉంటుంది. ఇలాంటి నాలుగు ఆపరేషన్ లను ఆస్పత్రిలో విజయవంతంగా చేసి ముగ్గురి చిన్నారులను డిశ్చార్జ్ చేయడం జరిగింది. మరో చిన్నారిని త్వరలోనే డిశ్చార్జ్ చేస్తాము.

# ఇళ్లల్లో చోరీలు చేసే పాత నేరస్తుల అరెస్టు

**-17.50 లక్షల విలువ చేసే సొత్తు స్వాధీనం**

**సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** రాత్రి వేళల్లో ఇళ్ళల్లోకి జొరబడి చోరీలకు పాల్పడే ఇద్దరు పాత నేరస్తులను మీర్‌పేట్ క్రైం విభాగం పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు వారి వద్ద నుండి రూ.17.50 లక్షల విలువ చేసే సొత్తును, చోరీలకు ఉపయోగించే పరికరాలను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు పంపారు. ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. నాగోల్ జైపురి కాలనీకి చెందిన కారు డ్రైవర్ కట్టెల అనూప్‌కుమార్ అలియాస్ టింకూ, నితీష్, రాజు (35), అంబర్‌పేట్ ఖదీర్‌బాగ్ నివాసి వెల్డింగ్ పని చేసే మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ అలియాస్ ఇప్పు (26)లు స్నేహితులు. ఇద్దరూ గత కొన్నేళ్లుగా దొంగతనాలకు అలవాటు పడ్డారు. అనూప్ 80 కేసుల్లో, అఫ్రోజ్ 52 కేసుల్లో నిందితులుగా ఉన్నారు. వీరు తెలంగాణలోని పలు జిల్లాల్లో అదే విధంగా మహారాష్ట్రంలోని అంకోలా పిఎస్ పరిధిలో నేరాలు చేసి జైలుకు వెళ్ళి 2024లో బయటకు వచ్చినా ప్రవర్తన మార్చుకోకుండా చోరీలు చేస్తున్నారు. ఈ క్రమంలో మరో పాత నేరస్తుడు అయిన భరత్‌కుమార్ శర్మతో చేతులు కలిపి ప్రణాళికలు వేసుకొని మీర్‌పేట్, ఆదిభట్ల, హయత్‌నగర్, చర్లపల్లి, మేడిపల్లి, కీసర, ఘట్కేసర్, భువనగిరి పిఎస్‌ల పరిధిలోనే కాకుండా నిజామాబాద్ ఆర్మూర్, నిర్మల్ బాసర, సూర్యాపేట కోదాడల పిఎస్‌ల పరిధిలో మొత్తం 23 దొంతనాలు చేశారు. రాత్రిళ్లు వీరు తాళం వేసి ఉన్న ఇళ్ళను టార్గెట్ చేసుకొని వాటిని పగులగొట్టి విలువైన బంగారు, వెండితో పాటు నగదును దొంగిలించడంతో పాటు పార్కింగ్ చేసిన వాహనాలను సైతం చోరీ చేస్తుంటారు. ఈ క్రమంలో మీర్‌పేట్ పిఎస్ పరిధిలో జరిగిన చోరీలపై దర్యాప్తు జరిపిన డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్, క్రైం సిబ్బంది నిందితులైన అనూప్ అఫ్రోజ్‌లను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు వారి వద్ద నుండి 170 గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి ఆభరణాలు, మూడు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకొన్నారు. నిందితులపై కేసులు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు పంపడం జరిగిందని ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు.

## రౌడీ షీటర్ హత్య కేసులో ఎనిమిది మంది అరెస్ట్



సమావేశంలో వెల్లడిస్తున్న దక్షిణ మండలం ఇంఛార్జి డిసిపి శ్వేత

**చార్మినార్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలోని డీలక్స్ మెడికల్ హాల్ ప్రాంతంలో ఈ నెల 13వ తేదీన ఫలక్‌నుమా ప్రాంతానికి చెందిన రౌడీ షీటర్ మహ్మద్ మసియుద్దీన్ హత్య చేసిన కేసులో ఎనిమిది మందిని డబీర్‌పుర పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు.నింధితుల వద్ద నుంచి నాలుగు కత్తులు, ఐదు సెల్ ఫోన్లు,రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలను దక్షిణ మండలం ఇంఛార్జి డిసిపి శ్వేత విలేకర్ల సమావేశంలో వివరించారు.ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్‌గా నమోదై ఉన్న మహ్మద్ మసియుద్దీన్ (30) పుచ్చ కాయల వ్యాపారం చేస్తున్న ఉమ్మర్ ఖాన్,మహ్మద్ పాషా జిలానీ అలియాస్ షేర్‌లను డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డబ్బులు విషయంలో వారి మధ్య వివాదం జరిగింది.ఈ నెల 19వ తేదీన నా వివాహం ఉంది,వివాహం తర్వాత చంపుతానని వారిని మసియుద్దీన్ బెదిరించాడు.ఈ నేపథ్యంలో రౌడీషీ టర్ మసియుద్దీన్‌ను హత్య చేయాలని పథకం వేశారు.ఈ నెల 13వ తేదీన రాత్రి డబీర్‌పురలోని అమ్మమ్మ ఇంటికి రౌడీషీటర్ మహ్మద్ మసియుద్దీన్ వచ్చా డు.స్థానిక డీలక్స్ మెడికల్ ప్రాంతంలో 13వ తేదీ రాత్రి మాటు వేసి ఉన్న డబీర్‌పుర ప్రాంతానికి చెందిన మహ్మద్ పాషా జిలానీ అలియాస్ షేర్ (42). మహ్మద్ ఉమ్మర్‌ఖాన్ (29), మహ్మద్ ఆరిఫ్ ఖాన్ (40),మహ్మద్ గౌస్ ఉద్దీన్ (36),మహ్మద్ తర్జాబా (29), సయ్యద్ ఇబ్రహీం (30),సయ్యద్ బషీర్ (40), మహ్మద్ అబూ బకర్ (28)లు కలిసి కత్తులతో రౌడీ షీటర్ మహ్మద్ మసియుద్దీన్‌పై దాడి చేయటంతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.రౌడీ షీటర్ మహ్మద్ మసియిద్దీన్‌ను హత్య చేసిన ఎనిమిది మందిని డబీర్‌పుర పోలీసులు మంగళవారు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విలేకర్ల సమావేశంలో మీర్ చౌక్ ఏసిపి ఎన్ఎస్ఎస్‌వి వెంకట ఫోటో నెం : (15బిజిఎన్3)

# పెళ్లి పేరుతో మోసగించిన వ్యక్తి అరెస్ట్

**కొంపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతిని గర్భవతిని చేసి తప్పించుకు తిరుగుతున్న వ్యక్తిపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన బొల్లం ఏసుదాసు డెవిడ్ (43) గత కొన్ని ఏళ్లుగా దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేటలో నివసిస్తున్నాడు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిందితుడు సోషల్ మీడియ క్యాంపైనరుగా పనిచేశాడు. స్వతహాగా ఫోటోగ్రాఫర్ అయిన ఇతను ఎన్నికల సమయంలో సోషల్ మీడియా క్యాంపెనర్‌గా పని చేసేవాడు. ఆ సందర్భంలో ఒక యువతిని సోషల్ మీడియా పని నిమిత్తం డ్యూటీలోకి తీసుకున్నాడు. ఈ క్రమంలో ఆ యువతికి మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగ తీసుకొని పెళ్లి చేసుకుంటానంటూ మోసగించాడు. అనంతరం ఆ యువతి గర్భం దాల్చడంతో యువతి తల్లి దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దుండిగల్ పోలీసులు అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాచుపల్లి పోలీసులకు కేసును బదిలీ చేశారు. దీంతో బాచుపల్లి పోలీసులు ఈ కేసు విషయంలో సమగ్ర దర్యాప్తు నిర్వహించి యువతి గర్భవతికి కారకుడైన బొల్లం ఏసుదాసును మంగళవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హైదరాబాద్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కొత్త కార్యవర్గ ఎన్నిక



హైదరాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్‌కు 2025-29కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తదితరులు

**నాంపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** హ్యాండ్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హెచ్‌ఎఫ్ఐకు చెందిన హైదరాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ 2025-29కుగాను నూతన కార్యవర్గం ఎన్నికలు విజయవంతంగా జరిగాయి. ఈ ఎన్నికలు తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ టిహెచ్ఎ సి. తిరుమల్‌రెడ్డి సహకారంతో బి.లక్ష్మణ్ పరిశీలకుడు; తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ టిఓఎ సహకార్యదర్శి పరిశీలకుడు; స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్; రిటర్నింగ్ అధికారి దేవేందర్ సమక్షంలో జరిగాయి. ఎంపికైన హైదరాబాద్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు : గౌరవాధ్యక్షుడు బి.సుదర్శన్‌రెడ్డి; ప్రధాన కార్యదర్శి ఎస్.ఆర్.సంజీవ్‌కుమార్; కోశాధికారి కె.నర్సింహ; ఉపాధ్యక్షులుగా : సుధాకర్, జి.శ్రీనివాస్‌రెడ్డి, వంశీమోహన, రఫిక్‌లు; సహకార్యదర్శులుగా : ఎస్.శివకుమార్, శ్యాంరావు, రత్నాకర్, గమన యలవర్తిలు; ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా గణేష్, రణధీర్, అఖిలరెడ్డి, బి.మౌనిక, పి.రమ్య, భగత్‌లాల్, రాజ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్లకు చెందిన ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జీహెచ్ఎంసీ పరిధిలోని ఎనిమిది డివిజన్లలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంట సర్కిళ్ల పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేపట్టేందుకు సర్కిల్‌కు 7 కోట్ల రూపాయల చొప్పున దాదాపు 14 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని వారు అధికారులకు తెలిపారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని తెలియజేశారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి సామాన్య ప్రజలకు ఎటువంటి అసౌకర్యంగా కలగకుండా చూడాలని తద్వారా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలిపేందుకు అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి పనిచేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ ఈఈలు లక్ష్మీ గణేష్, డీఈ పాపమ్మ, శిరీష, రూపా దేవి, ఏఈలు కళ్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలగడం లేదని ఫిర్యాదు



ఉప కమిషనర్ నరసింహకి ఫిర్యాదు చేస్తున్న ఎస్సార్ నాయక్ నగర్ వాసులు

**జీడిమెట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో సర్కిల్ ఉప కమిషనర్ నరసింహకి సుభాష్ నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్ నగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఏరియా కమిటీ సభ్యులు గుబ్బల లక్ష్మీనారాయణ, కాలనీ మాజీ అధ్యక్షుడు ఆలూరీ వెంకట శేషయ్యలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ నరసింహ వెంటనే వారి సిబ్బందితో మాట్లాడి గత కొన్ని రోజులుగా ఎందుకు వెలగడం లేదని అడిగి కారణాలు తెలుసుకున్నారు. ఇంకెప్పుడు లైట్లు వెలగటం లేదని ఫిర్యాదు రావద్దని వెంటనే వాటిని రిపేర్ చేయాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా లైట్లు వెలిగేటట్టు చూస్తానని సర్కిల్ ఉప కమిషనర్ నరసింహ హామీ ఇచ్చారు. అలాగే శానిటేషన్‌కు చెందిన పలు సమస్యలను పరిష్కరించాలని సర్కిల్ వైద్యాధికారి కవితని కోరడం జరిగింది.

## దేశంలోనే మొదటిసారిగా రోబోటిక్ మోకాలి మార్పిడి -డా.రవిచంద్ర వట్టిపల్లి

**హైదరాబాద్, ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**
భారతదేశంలో మొట్టమొదటి రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జన్, ఎస్జి ఆర్థోకేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి విజయవంతంగా నిర్వహించారు. ఈమేరకు మంగళవారం దీనికి సంబంధించిన విశేషాలను తెలియజేయటానికి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఒక సమావేశం నిర్వహించారు.విశాఖపట్నంలోని కేర్‌లో అత్యంత సంక్లిష్టమైన ఈ కేసుకు విజయవంతంగా చికిత్స చేశామని తెలిపారు. 50 ఏళ్ల రోగికి అత్యంత సవాలుతో కూడిన వైద్య చరిత్ర ఉందని సాంప్రదాయపరంగా చూస్తే, అటువంటి కేసులకు 18 నెలల కాలంలో పలుమార్లు శస్త్రచికిత్సలు అవసరమవుతాయన్నారు. వీటిలో ఇంప్లాంట్ తొలగింపు, వైకల్య దిద్దుబాటు చివరికి కీళ్ల మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విధానాలు అనుసరించాల్సిన అవసరం లేకుండానే అధునాతన వెలిస్ రోబోటిక్ సిస్టమ్‌ను ఉపయోగించి రోగి వైకల్యాన్ని విజయవంతంగా సరిదిద్దామన్నారు. ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్‌ను తొలగించాల్సిన అవసరం లేకుండా ఒకే ప్రక్రియలో మొత్తం మోకీలు మార్పిడిని నిర్వహించామని తెలిపారు. ఈసందర్భంగా శస్త్రచికిత్స చేసిన తీరును రవిచంద్ర ప్రదర్శించి ఉపయోగించిన అధునాతన పద్ధతులు, రోబోటిక్ సాంకేతికత యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని వివరించారు. వైద్య చికిత్సలో ఇది ఒక ముఖ్యమైన పురోగతి అని ఆయన పేర్కొన్నారు.



బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని పిఅండ్‌టీ కాలనీలో వెలిసిన అక్రమ నిర్మాణంను కమిషనర్ శరత్‌చంద్ర ఆదేశాల మేరకు తెలంగాణ మున్సిపల్ యాక్ట్ 2019, 178,181సెక్షన్ల కింద సీజ్ చేస్తున్న టౌన్‌ప్లానింగ్ అధికారుల దృశ్యం.

## త్వరలో తెలుగు విశ్వవిద్యాలయంలో పీజి డిప్లమాగా అవధానం

- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు



సభలో ప్రసంగిస్తున్న నిత్యానందరావు, హనుమంతరావు, దత్తాత్రేయశర్మ తదితర అతిథులు

**నాంపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** తెలుగుజాతికే సొంతమైన అవధానంను మరింత ప్రాచుర్యంలో తీసుకురావడానికి తెలుగు విశ్వవిద్యాలయ కోర్సుగా గుర్తించి విశ్వవిద్యాలయం ద్వారా త్వరలో పీజి డిప్లమా ప్రవేశపెట్టనున్నట్లు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు ప్రకటించారు. తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజ-పద్యం, అవధాన విద్యావికాస పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని విశ్వవిద్యాలయ డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 3రోజులపాటు దిగ్విజయంగా జరిగిన శతావధాన షడానన, పూర్ణచంద్ర డా. మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ సంపూర్ణ శతావధానం విజయోత్సవం సభలో ప్రసంగిస్తూ నిత్యానందరావు తెలిపారు. ఈమేరకు అవధాన విద్యా వ్యాప్తికి విశేషంగా కృషిచేస్తున్న అవధాన విద్యాపరిషత్, అధ్యక్షుడు మారుమాముల దత్తాత్రేయశర్మతో తెలుగు విశ్వవిద్యాలయం ఒక ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శతావధాని వెంకటరమణ పట్వర్ధన్, ఎం. దత్తాత్రేయశర్మ, ఎం.వెంకటరమణశర్మ, ఆచార్య కోట్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాలను విజయవంతం చేయాలి : కార్తిక్‌రెడ్డి



బండ్లగూడ జాగీర్ బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి కార్తిక్‌రెడ్డి.

**నార్సింగి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఈ నెల 27.వ,తేదీన వరంగల్ జిల్లాలో జరుపతలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని ఇంచార్జి పి.కార్తిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం బండ్లగూడ కార్పోరేషన్‌లో బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నాగరాజు నాయకత్వంలో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తిక్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పిడికెడు మందితో టిఆర్ఎస్ పార్టీని స్థాపించి, దేశంలోని పార్టీలన్నింటిని ఒప్పించి తెలంగాణ రాష్ట్రంను సాధించిపెట్టారన్నారు. జై తెలంగాణ అంటేనే పార్టీలు రాజకీయ నాయకులను పక్కన పెట్టేవని, సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చే వారు కాదని, మంత్రులను దించేసే వారన్నారు. అలాంటి సమయంలో ధైర్యం,సాహసం చేసి టిఆర్ఎస్ పార్టీని పెట్టి, తెలంగాణ బిడ్డలందరిని ఏకం చేసి ఉధృతంగా ఉద్యమాన్ని నడిపారన్నారు. ఒక్క రక్తం చుక్కా కారకుండా, నీళ్లు, నిదులు, నియామకాలలో తెలంగాణ బిడ్డలకు జరుగుతున్న అన్యాయంను లెక్కలతో సహా వివరించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను దేశ నాయకులకు వివరించారన్నారు. ఆమరణ దీక్ష చేసి, చావు అంచు వరకు వెళ్లి తెలంగాణ ప్రకటనను చేయించిన మహానేత కేసీఆర్ అని గుర్తు చేశారు. తెలంగాణను సాధించి, పదేళ్లపాటు సిఎంగా పని చేసి అన్ని రంగాల్లో రాష్ట్రంను అగ్రస్థానంలో నిలిపారన్నారు. 25.ఏళ్లలో రాష్ట్రం కోసం కేసీఆర్, టిఆర్ఎస్, బిఆర్ఎస్ చేసిన కృషిని గడప గడపకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందని కార్తిక్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాము డు యాదవ్, రవి కుమార్, నారాయణ, సుధాకర్ గౌడ్, వెంకటేష్, చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత, మహేందర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు తీపిని తీర్చిన కారణజన్ముడు రేవంత్ రెడ్డి : కూన శ్రీశైలం గౌడ్



సహపంక్తి భోజనం చేస్తున్న కూన శ్రీశైలం గౌడ్

**జీడిమెట్ల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 డివిజన్ లెనిన్ నగర్‌లో సన్నబియ్యం లబ్దిదారులు లక్ష్మమ్మ భాస్కర్ దళిత కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ వారి కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం లబ్ధిదారుని ఇంట్లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి, లక్ష్మమ్మ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యం పథకం లబ్దిదారుని ఇంట్లో మధ్యాహన భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, రాజిరెడ్డి, రామ్ నర్సయ్య, రామిరెడ్డి,శ్రీనివాస్, నాగరాజు, శ్రీదేవి, చంద్రవతి, లత, రవి, మధు, సంతోష్, సతీష్, లాల్ మహమ్మద్, రవీందర్ రెడ్డి, వెంకట్ రాజు, రవి చారి, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన సత్యం శ్రీరంగం

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**
కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది దీనిపై వెంటనే విచారణ జరిపించాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నాయి. ఎమ్మెల్యేలను కొనడానికి ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టడానికి పారిశ్రామిక వేత్తలు మమల్ని కలుస్తున్నారు, తెలంగాణ ప్రభుత్వాన్ని ఎక్కువ కాలం నిలబడదు, త్వరలోనే కూల్చబోతున్నాం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అధికారం పోయిందన్న అహంకారంతో కల్వకుంట్ల కుటుంబానికి కడుపు మండుతుందని అన్నారు. ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొట్టే నైతిక హక్కు, రాజ్యాంగాన్ని ఖుని చేసే హక్కు ఎక్కడిదని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుధంగా మాట్లాడినా మాటలు అని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉందనీ కేసీఆర్ ఫార్మ్ హౌస్‌లో పడుకొని ఇవాళ ప్రజాప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్‌ని కూలదోయడానికి కుట్రలు చేస్తున్నారనీ దుయ్యబట్టారు. కేసీఆర్ ఆత్మ అయినటువంటి కొత్త ప్రభాకర్ రెడ్డితో మాట్లాడించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాలనీ సత్యం శ్రీరంగం అన్నారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన డానియేల్



గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సర్టిఫికేట్లతో డానియేల్ ఆంద్రూ

**సైఫాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాకు చెందిన డానియేల్ ఆంద్రూ జగదం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో స్థానం సాధించారు. నగరంలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌లో గత డిసెంబరు మాసంలో జరిగిన మ్యూజిక్ విభాగంలో కీబోర్డు ఇనుస్ట్రుమెంట్ వాయిస్తూ మూడు స్వరాలను 45 సెకండ్లలో పాడి రికార్డు సృష్టించారు. దీంతో గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సరిఫికేట్లలను ఆ సంస్థ ప్రతినిధులు ఆయనకు అందజేశారు.

## తెలుగుభాషా ప్రాభవానికి మండలి కృషి చిరస్మరణీయం : భవానీ ప్రసాద్



మండలి వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవ క్యాలెండరును ఆవిష్కరిస్తున్న జస్టిస్ భవానీప్రసాద్, కొలకలూరి ఇనాక్, వెంకటేశ్వరరావు, రఘురామ్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభల సూత్రధారి మండలి వెంకట కృష్ణారావు తెలుగుభాషా ప్రాభవానికి చేసిన అశేషకృషి చిరస్మరణీయమని ఏపి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రథమ ప్రపంచ తెలుగు మహాసభలు జరిగి 70ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ సభలో నాటి విద్యాశాఖ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవ క్యాలెండరు ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఆచార్య కొలకలూరి ఇనాక్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీ ప్రసాద్ విశిష్ట అతిథులు సారిపల్లి కొండలరావు, డా. ఎల్లా వెంకటేశ్వరరావు, ఆచార్య టి.గౌరీశంకర్, డా. గంధం సుబ్బారావు, కిన్నెర రఘురామ్ తదితరులతో కలిసి మండలి వెంటక కృష్ణారావు శతజయంతి ఉత్సవ క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు.

## వైద్యం వికటించి మహిళ మృతి చెందిన కేసులో డాక్టర్ అరెస్ట్..

**కొంపల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
సరైన వైద్యం చేయడం తెలియక రోగి మృతికి కారకుడైన డాక్టర్‌ను బాచుపల్లి పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం గత సంవత్సరం జూలైలో బాచుపల్లిలోని స్థానిక ఎస్ఎల్‌జి ఆసుపత్రిలో సరస్వతి (43) అను మహిళ చికిత్స కొరకు ఆసుపత్రిలో చేరింది. ఆమెకు డాక్టర్ ఎస్.సతీష్ కుమార్ ఎస్ఎల్‌జి ఆస్పత్రిలో పనిచేసే వైద్యుడు సరైన చికిత్స చేయకపోవడంతో ఆమె మరణించింది. దీంతో సరస్వతి కుమారుడు పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు పిఎంఈ వైద్య పరీక్షల కోసం సిఫారసు చేశారు. పీఎంఈ వైద్య పరీక్షలో డాక్టర్ నిరక్ష్యం కారణంగానే చికిత్స చేయడం, అతనికి సరిగా తెలువకపోవడం కారణంగానే రోగి సరస్వతి మృతి చెందినట్లు పిఎంఈ వైద్య పరీక్షలో తేలింది. దీంతో రోగి మృతికి కారకుడైన ఎస్ఎల్‌జి ఆసుపత్రి డాక్టర్ ఎస్.సతీష్ కుమార్‌ను బాచుపల్లి పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వైద్యం సరిగా చేయడం రాని వైద్యులను నియమించుకొని రోగి మృతికి పరోక్షంగా కారకులైన ఎస్ఎల్‌జి ఆసుపత్రి యాజమాన్యంపై కూడా బాచుపల్లి పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## 20న రైల్వే ఉద్యోగాలు సాధించడానికి ఉచిత శిక్షణకు రాత పరీక్ష

**హైదరాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**
రైల్వేలో ఉద్యోగాలు సాధించడానికి కావల్సిన శిక్షణను పరవ స్తూ క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ (గ్రీన్లాండ్స్) సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందిం చనున్నారు. రైల్వేలో ఉద్యోగం పొందడానికి 3 నుంచి 4 నెలల పాటు అన్ని విధాల శిక్షణను నిరుద్యోగ యువతకు ఇవ్వనున్న ట్లు సంస్థల ప్రతినిధులు గద్దె భాస్కర్, ముప్పరాంరెడ్డి, ఫ్రొఫె సర్ లక్ష్మీకుమారిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణ పొందే నిరుద్యోగ యువతకు వచ్చే ఈ నెల 20వ తేదిన అర్హత పరీక్షను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత పరీక్షలో ఉత్తీర్ణులైన నిరుద్యోగులకు ఉచిత భోజనం, వసతి, కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. శ్రీధర్ సీసీఈ ఇనిస్టి ట్యూట్ సహకారంతో ఉత్తమ శిక్షణ అందిస్తామన్నారు. రెండు తెలుగు రాష్ట్రల్లోని వివిధ నగరాల్లో అర్హత రాత పరీక్షను నిర్వ హించడం జరుగుతుందన్నారు. అర్హత పరీక్షకు హాజరు కావాల్సి న వారు ముందుస్తుగా తమ పేర్లను ఈ నెల 17వ తేది లోపు నమోదు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల వారు పరవస్తు క్రియే టివ్ ఫౌండేషన్ ఫేస్బుక్ పేజీ సంప్రదించవచ్చన్నారు.

## హిందూ కోడ్ బిల్లు పున్నరుద్ధరింపచేస్తేనే అంబేడ్కర్‌కు ఇచ్చే ఘనమైన నివాళి



ప్రముఖ రచయిత జయసూర్య రచించిన భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్.అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, చిత్రంలో కళావిఎస్.జనార్ధనమూర్తి తదితరులు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఒక్క దళితులకే కాదు శ్రామికులకు కూడా చైతన్యవంతమైన జీవితం ఉండాలన్న ప్రణాళికలను రూపొందించిన మహనీయుడు భారతరత్న బి.ఆర్. అంబెడ్కర్ అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. మంగళవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో అధ్యక్షుడు కళా వి.ఎస్.జనార్దన మూర్తి అధ్యక్షతన ప్రముఖ రచయిత జయసూర్య రచించిన భారతరత్న బాబాసాహెబ్ బి.ఆర్.అంబెడ్కర్ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు.అంబెడ్కర్ కేవలం దళితుల పక్షపాతి అని అనుకుంటారని కానీ భారతీయులలో చైతన్య తీసుకురావడానికి జనం మొత్తాన్ని ప్రేమించిన వ్యక్తిగా ఆయనను గుర్తుంచుకోవాలని అన్నారు. మనిషిని ప్రేమించాడని, ఉన్నవాడు ఉన్నచోట కాకుండా ఉన్నంతంగా ఎదగాలని ఆకాక్షించారని, అంత అద్భుతమైన వ్యక్తిని అర్థం చేసుకోవడంలో ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డ సందర్భాలు కూడా ఉన్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని ఏర్పరిచిన తరువాత ఇందులో మార్పులు వచ్చిన తరువాత భవిష్యత్తు బాగుండడానికి వీలైనంత తొందరగా దేశం మొత్తం చైతన్యవంతం కావాలని ఆశపడ్డ వ్యక్తి అంబెడ్కర్ అని కొనియాడారు. అంబెడ్కర్ నిజమైన నివాళి ఇవ్వాలంటే 1951 సంవత్సరం లో నాడు న్యాయశాఖ మంత్రిగా ఉన్న సమయంలో స్త్రీలకు మేలు చేసే హిందూ కోడ్ బిల్లు కు ఆమోదం పొందకపోవడమేనని, ఆ బిల్లుకు పాలకులు తిరిగి నిర్జీవంగా పంపడం జరిగిందని ఆ బిల్లుకు తిరిగి ప్రాణం పోస్తేనే ఆయనకు నిమయిన నివాళి అని అన్నారు. అంబెడ్కర్ అనే వ్యక్తి దేశంలో జన్మించి ఉండకపోతే ఈ దేశం నూరేళ్లలో సంపన్నమైన దేశం అయ్యేది కాదని, ఆ మహానుభావుడి వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘసేవకులు భవాని శ్రీనివాస్, కోళ్ల సుధాకర్, పాత శివ కుమార్, వీణాపాణి దితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు గోపోజు రమేష్ బాబు రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

**చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు మాల సంఘాల జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ గోపోజు రమేష్ బాబు రూపొందించిన మాల మహానాడు నూతన సంవత్సర క్యాలెండరణ సభ మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి హాజరై ఆవిష్కరించి ప్రసంగించారు. భారతదేశానికి ఇంత గొప్ప రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలని, అంబేద్కర్ వాదాన్ని నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గోపోజు రమేష్ బాబు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించారని, ఓసి,బీసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు రిజర్వేషన్లు కల్పనకు కృషి చేశారన్నారు. ఆ మహనీయుడి జయంతిని రాష్ట్రం అంతట అన్ని వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు కొండ్ర రాజలింగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలికి కృష్ణమూర్తి రాష్ట్ర కార్యదర్శి ఎన్నమల్ల శ్రీకాంత్ తాలూకా అనిల్ చేతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ అండ్ మిసెస్ సీజన్ 2 పోస్టర్ ఆవిష్కరణ

**హైదరాబాద్,ఏప్రిల్ 15,ప్రభాతవార్త:**
హైదరాబాద్ వేదికగా ఇటీవలే నిర్వహించిన మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటీఫుల్ ఈవెంట్ విజయవంతం కావడంతో సక్సెస్ మీట్ నిర్వహించారు. దీనిలో భాగంగా మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటీఫుల్ సీజన్ 2ను ప్రకటించారు. రెండో సీజన్ కు సంబంధించిన పోస్టర్ ను ఫౌండర్ కిరణ్మయి అలివేలు , సీజన్ 1 విజేతలతో కలిసి ఆవిష్కరించారు. ఔత్సాహిత యువ వనితలకు ఇది మంచి వేదికని కిరణ్మయి చెప్పారు. నిత్య జీవితంలోని ఆలోచనలు, ఆశయాలకు పెళ్లి ముగింపు కాదనీ, మరో అద్భుత ఆరంభమన్నారు. మగువ సౌందర్యాన్ని మరింత గ్రాండ్‌గా ప్రదర్శించడానికి ఈ ఈవెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో పలు ఫ్యాషన్ షోలు, బ్యూటీ కాంటెస్ట్స్ లో పాల్గొన్న అనుభవంతో, ఔత్సాహికులకు అవకాశాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ వేదికను ఏర్పాటు చేశామన్నారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలను ఫ్యాషన్ వేదికపై ప్రోత్సహించడమే లక్ష్యమన్నారు. అలాగే క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడంతో పాటు సామాజిక బాధ్యతతో కొన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్టు మిస్ అండ్ మిసెస్ స్ట్రాంగ్ అండ్ బ్యూటీఫుల్ ఫౌండర్ కిరణ్మయి అలివేలు చెప్పారు. సీజన్ 2 ప్రకటన సందర్భంగా మొదటి సీజన్‌లో విజేతలుగా నిలిచిన వారంతా ర్యాంప్ వ్యాక్ తో అలరించారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది : జగదీశ్వర్‌గౌడ్



వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేసిన జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**
మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. భారతినగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎంఐజీ కాలనీలోని ఇందిరాగాంధీ మహిళా భవన్‌లో జరిగిన జనశక్తి సంస్థాన్(స్కిల్ ఇండియా) మహిళా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి,గ్రేటర్ హైదరాబాద్ స్టాడింగ్ కమిటీ సభ్యులు జగదీశ్వర్‌గౌడ్ హాజరయ్యారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మాజీ కౌన్సిలర్ మోహన్‌గౌడ్,మహిళా అధ్యక్షురాలు జ్యోతి,డివిజన్ అధ్యక్షులు గిరి నియోజక వర్గ సీనియర్ నాయకులు ఉరిటి వెంకట్రావు,ప్రవీణ్‌లతో కలిసి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని,ఇందిరా మహిళా శక్తి పథకం వంటి కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. వడ్డీలేని రుణాలు, స్కిల్ యూనివర్సిటి ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రమాదభీమాను కూడా మహిళలకు అందిస్తుందని గుర్తుచేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రాజక్టులకు క్రెడిట్ అందించటం,నిర్ధిష్ట శిక్షణ, కౌన్సిలింగ్ నిర్వహించటం, సంబందిత ప్రాజెక్టులపై సమాచారాన్ని సేకరించటం ద్వారా మహిళలకు సాధికార పరచటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతి పథకాన్ని అమలు చేయటం జరుగుతుందన్నారు. ఆర్థిక సాతంత్ర్యం,సాంస్కృతిక పరిరక్షణ,మహిళా ప్రాతినిధ్యంపై దృష్టి సారించి,ప్రభుత్వం మహిళలకు సాధికారత కల్పించటం వారి పురోగతిని నిర్ధారించటమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగ్, ఠాకూర్, సునీల్ విశ్వనాథ్‌లతో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో దళితరత్న అవార్డును అందుకుంటున్న మణికొండ శివాజీనగర్‌కు చెందిన అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్ దృశ్యం.

## భారతీయ నృత్య గురువుల సమావేశం



భారతీయ నృత్య గురువుల సమావేశంలో పాల్గొన్న చినుకు కల్చరల్ సొసైటి అధ్యక్షుడు పి ఎన్ మూర్తి, భూపతి వెంకటేశ్వర్లు

**చిక్కడపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**
నాట్య కళలు సాంస్కృతిక వికాసానికి పాదులు నాగరికత వికాసానికి చిరునామాలు అని భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం(టిపిఎస్‌కె) అధ్వర్యంలో భారతీయ నృత్య గురువుల సమావేశం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని టిపిఎస్‌కెలో చినుకు కల్చరల్ సొసైటి అధ్యక్షుడు పి ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ నృత్యాలన్నీ ఒకే వేదిక మీద ప్రదర్శించి సార్వత్రికతను చాటడం కోసం. సామాజిక సాంస్కృతిక అంతరాలు ,అడ్డంకులు దాటి సకల కళలు సామాన్యులకు దగ్గర చేయడం, నృత్య గురువులను శాస్త్రీయ నృత్యకారులను సాంస్కృతికంగా ఏకం చేయడం ప్రజలకు ,పిల్లలకు మంచి విలువలు మనసులకు ఎక్కించడంఇది సకల కళల సమ్మేళనం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. నాట్యం గొప్ప శాస్త్రం అది ఒక సముద్రం లాంటిది దాన్ని విశ్వ వ్యాపితం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో టిపిఎస్‌కె అధ్వర్యంలో "సకల కళల నృత్య సమ్మేళనం" మే మూడోవ వారంలో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహిస్తున్నారని అన్నారు. చిఈ కార్యక్రమంలో శాస్త్రీయ సంగీతం నృత్య గురువులు వరుణ్, కృష్ణ, పవన్ , లావణ్య యోగా టీచర్ రాధిక శ్రీనివాస్ కూచిపూడి కె రమాదేవి భరతనాట్యం పీ లక్ష్మీ మ్రదేవి కోలాటం గురువు అచ్చుతాంబ, సౌజన్య ,నృత్య గురువులు, నిఖిలేష్ వెస్ట్రన్ డాన్స్ మాస్టర్ తదితర నృత్య గురువులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన మహబూబ్ నగర్ పాలకొండ ప్రాంతానికి చెందిన శివ (23) ఇటీవల మహబూబ్‌నగర్‌లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో చికిత్స నిమిత్తం జగద్గిరి గుట్టలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడు శివను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి శివకు వైద్య సేవలు అందించాలని త్వరగా కోలుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే శివ తల్లి, సోదరులను కలిసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఊట్ల చంద్రారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన కార్పొరేటర్లు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఇండిగో విమానంలో 74 ఏళ్ల వృద్ధుడికి తీవ్ర అస్వస్థత

-సిపిఆర్ చేసి ప్రాణం కాపాడిన మల్లారెడ్డి కోడలు

**హైదరాబాద్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**
విమాన ప్రయాణంలో తీవ్ర అస్వస్థతకు గురైన ఓ వృద్ధుడి ప్రాణాలను మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి సమయస్ఫూర్తితో కాపాడారు. శనివారం రాత్రి ఇండిగో విమానంలో జరిగిన ఈ సంఘటనలో, ఆమె చేసిన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) వృద్ధుడికి పునర్జన్మనిచ్చింది.వివరాల్లోకి వెళితే. .శనివారం అర్ధరాత్రి ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో, 74 ఏళ్ల వయసున్న ఓ ప్రయాణికుడు తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ఆయన అపస్మారక స్థితిలోకి జారుకోవడంతో పాటు, నోటి నుంచి ద్రవం బయటకు రావడం ప్రారంభమైంది. దీంతో తోటి ప్రయాణికులు, విమాన సిబ్బంది ఆందోళనకు గురయ్యారు.అదే విమానంలో ప్రయాణిస్తున్న ప్రీతిరెడ్డి ఈ పరిస్థితిని గమనించి తక్షణమే స్పందించారు. వృత్తిరీత్యా వైద్యురాలైన ఆమె, ఆ వృద్ధుడిని ప్రాథమికంగా పరీక్షించారు. ఆయన రక్తపోటు (బీపీ) బాగా తగ్గిపోయిందని నిర్ధారించుకున్నారు. పరిస్థితి విషమంగా మారడంతో వెంటనే సీపీఆర్ ప్రక్రియను ప్రారంభించారు. కొంత సమయం పాటు ఆమె చేసిన ప్రయత్నం ఫలించి, వృద్ధుడి పరిస్థితి కొంత మెరుగుపడింది.విమానం ల్యాండ్ అయిన వెంటనే, విమానాశ్రయ సిబ్బంది ఆ వృద్ధుడిని మెరుగైన వైద్యం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

## బస్తీలలో పర్యటించిన కార్పొరేటర్



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి బస్తీలలో పర్యటిస్తున్న దృశ్యం

**చార్మినార్,ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆర్‌జికె లక్ష్మీగూడ,దుర్గానగర్ బస్తీలలో మంగళవారం డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ,ఆర్‌జికె బ్లాక్ ప్రహరీ గోడ నిర్మాణ పనులు దెబ్బతిన్నాయని,ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు,చిన్న డామేజ్ పనులు కూడ చేయక పోవటం పట్ల అధికారులపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రేణుక, జిహెచ్ఎంసి వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్ధన్,నాయకులు బబ్లూ,మనోహర్ రెడ్డి,సచిన్,శ్రావణ్,పాండు యాదవ్,నందిని,శంకర్ రెడ్డి,శేఖర్ రాకేష్,శానిటేషన్ ఎస్ఎఫ్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## బియన్‌రెడ్డి నగర్ ఫేస్1 అభివృద్ధికి కృషి : లచ్చిరెడ్డి



కార్పొరేటర్ లచ్చిరెడ్డిని సన్మానిస్తున్న సంక్షేమ సంఘం నాయకులు.

**వనస్థలిపురం ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** సంక్షేమ సంఘం సభ్యులు నూతన కమిటీ ఏర్పరచుకున్న సందర్భంగా మంగళవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. అదేవిధంగా కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ధనరాజ్, ట్రెజరర్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు రాములు, జాయింట్ సెక్రెటరీ రవి కిరణ్ రెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అలెగ్జాండర్, సత్యనారాయణ, మల్లారెడ్డి, ప్రభాకర్, హరి గోపాల్, అజయ్, కాశీ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామచంద్ర మూర్తి మరియు తదితరులు ఉన్నారు.

## శాంతి భద్రతలను పరిరక్షంచడమే పోలీసుల కర్తవ్యం

### -ఇన్‌స్పెక్టర్ బ్రహ్మ మురారి




చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారిని సన్మానిస్తున్న కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్ తదితరులు

**మలక్ పేట ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** శాంతి భద్రతలను పరిరక్షంచడమే పోలీసుల కర్తవ్యమని చాదర్ ఘాట్ ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి పేర్కొన్నారు. చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బ్రహ్మ మురారిని కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, చౌకి రవికుమార్, చేగిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, రామకృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శాలువతో సత్కరించి ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ బ్రహ్మ మురారి మాట్లాడుతూ చాదర్ ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో వివిధ బస్తీలను , కాలనీలను సందర్శిస్తామని పేర్కొన్నారు.

## విద్యార్థులకు విద్యతో పాటు వినోద కార్యక్రమాలు అవసరం : శ్రీకాంత్ రెడ్డి



అడ్వెంచర్ కర్నివాల్ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం

**వనస్థలిపురం ఏప్రిల్ 15,ప్రభాతవార్త :** విద్యార్థుల కు విద్యతో పాటు క్రీడలు, వినోద కార్యక్రమాలు ఎంతో అవసరమని బచ్ పన్ పాఠశాల డైరెక్టర్ కే. శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ లోని వనస్థలి హిల్స్ కాలనీలో గల బచ్ పన్ అకాడమిక్ హైట్స్ పాఠశాల లో విద్యార్థుల కు ఏర్పాటు చేసిన అడ్వెంచర్ కార్నివాల్ కార్యక్రమాన్ని రీజినల్ డైరెక్టర్ కె.రూపా రెడ్డి తో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు ఉల్లాసంగా ,ఉత్సాహం గా ఈ అడ్వెంచర్ కార్నివాల్ వినోద కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వినోద కార్యక్రమాల వల్ల విద్యార్థుల విద్యార్థులలో ఉల్లాసం,ఉత్సాహం తో పాటు మనోవికాశాన్ని పెంపొందిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కే. కౌశిక్ రెడ్డి, జి.సునీత, ప్రిన్సిపాల్ ఎస్.కల్పవల్లి,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపీ ఈటలకు వినతి



ఈటల రాజేందర్‌తో మాట్లాడుతున్న కాలనీ వాసులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. న్యూదిల్‌సుఖ్‌నగర్‌కాలనీ వాసులు తమ కాలనీలో వివిధ సమస్యలు ఉన్నాయని, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి విషయంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రంగా నర్సింహాగుప్తా, కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు, పద్మిని, సుస్మిత, గోవింద్ రాజు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్‌యాదవ్, నాయకులు వినోద్‌యాదవ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలి:జిన్నారం



సమావేశంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను దిగ్విజయం చేయడానికి గులాబీ దండు సిద్ధం కావాలని మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం, రజతోత్సవ మహాసభల నేపథ్యంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. వరంగల్ సభ విజయవంతం చేయడానికి అవలంబించాల్సిన పలు విషయాలపై పలువురు నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అద్యక్షులు తోట మహేష్‌యాదవ్, నాయకులు గట్టు శ్రీనివాస్, రమణరెడ్డి, అజయ్, ఎస్‌కె.జాఫర్, అప్పరావు, నాగరాజు, టింకు, ప్రమోదు, విజయ్, అంజి, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్

**తార్నాక, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా తార్నాక డివిజన్ సత్యనగర్ అంగన్ వాడి సెంటర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి,టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో స్థానిక గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. అలాగే, పోషణ విలువల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంగన్‌వాడి కార్యకర్తలు, సామాజిక సేవకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ శ్రీమతి శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ మంచి ఆరోగ్యానికి దోహదపడే విధంగా మన రోజువారీ ఆహారంలో అన్ని రకాల ఆహార పదార్థాలను చేర్చుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. ముఖ్యంగా అందుబాటులో చౌకగా లభించే పోషక విలువలతో



జాతీయ పోషణ మహోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి

నిండిన ఆకుకూరలు, పండ్లు, మిల్లెట్స్, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలను రోజువారీగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమం సందర్భంగా గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టిక ఆహార ప్రదర్శనలు, పిల్లల ఆరోగ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు.

## రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం : రజితరెడ్డి

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి,వివిధ శాఖల అధికారులతో కలిసి సాయిబాబాకాలనీ నుంచి సూర్య నగర్ కాలనీ వరకు చేపడుతున్న బైపాస్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి ఏషియన్ మాల్ వరకు రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ డివిజన్‌లోని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యేకంగా రోడ్డు నిర్మిస్తున్నామని తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లెక్కల అంజిరెడ్డి, తుమ్మల దేవిరెడ్డి, సురేష్, సుమన్‌శర్మ, రత్నం, తుమ్మల రాజేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి,



ఉప్పల్‌లో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

రమణారెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షపతి, అంజయ్యగౌడ్, బీమయ్య, బిక్షంరెడ్డి, నరేందర్, నరేష్‌గౌడ్, ఉపేందర్, సురేష్ యాదవ్, జంగారెడ్డి, ప్రమోదా, పీరంబీ, సుమలత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో టిబి రోగులకు పౌష్టికాహారం కిట్లు పంపిణీ

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి ముక్త బారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం టిబి రోగులకు ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థ నిక్షయ్ మిత్ర సహకారంతో రోగులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర టిబి జాయింట్ డైరెక్టర్ రాజేశం, జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరి మాట్లాడుతూ టిబి రోగులు మందులతోపాటు, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నుంచి కోలుకోవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి నివారించడంలో ముందస్తు వ్యాధి నివారణ పూర్తి కాలం మందులు వాడడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ టిబి డా.శ్రీదేవి మాట్లాడుతూ ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ సంస్థకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. నిశ్చయ మిత్ర ద్వారా దాతలు ముందుకు వచ్చి టిబి బారిన పడిన రోగులకు న్యూటిషన్ కిట్లు అందించడంలో సహాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డా.సత్యవతి, ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.



రోగులకు పౌష్టికాహారం కిట్లు అందజేస్తున్న రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డా.రాజేశం, జిల్లా వైద్యాధికారి డా.ఉమాగౌరి తదితరులు

శౌశీల్య, అభిలాష్ స్టేట్ ప్రాజెక్ట్ లీడర్ ప్లాన్ ఇండియా ఆర్గనైజేషన్ శ్రీనివాస్, వాసు, ప్రసాద్, స్టేట్ జాయింట్ డైరెక్టర్ టిబి సెల్ బి.వెంకటేశ్వరెడ్డి, బోగ ప్రకాష్, శశీద ర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 6 టిబి యూనిట్లలో సుమారు 750 మంది రోగులకు రెండు నెలలకు సరిపడా న్యూట్రిషన్ కిట్లు అందజేసినట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయంతం చేయాలి

### -వరంగల్‌కు భారీ సంఖ్యలో తరలివెళ్ళాలి
### -మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పిలుపు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఇంటి పార్టీగా భాసిల్లుతున్న బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ స్థాపన జరిగి 25 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన రజతోత్సవ భారీ బహిరంగ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు, అభిమానులు, మహిళలు తరలివెళ్ళడానికి సమాయత్తం చేస్తున్న క్రమంలో మంగళవారం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్‌పేట్‌లోనున్న పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి విచ్చేసిన ఆమె పార్టీ నేతలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పార్టీ స్థాపన జరిగి ఉద్యమంతో ప్రారంభమై ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తొమ్మిదిన్నరేళ్ళ స్వరాష్ట్ర పాలన..సిఎంగా కెసిఆర్ అందించిన సేవలను చాటే ఈ సభ చారిత్రాత్మకమవుతుందని ఆమె వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజావ్యతిరేక పాలన.. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించే విధంగా జరుగుతున్న తీరును ఎండగడుతూ ప్రజలంతా కెసిఆర్ వెంటే ఉంటామని కదం తొక్కుతూ ఛలో వరంగల్ సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ నెల 27వ తేదీన ఉదయమే మహేశ్వరం నియోజకవర్గంలోని గ్రామాలు, డివిజన్లలో పార్టీ జెండాలు ఎగురవేయాలనీ, ప్రతి ప్రాంతంలో సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను అతికిం



సన్నాహక సమావేశంలో ప్రసంగిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

చాలని ఆమె సూచించారు. రాష్ట్రానికి కెసిఆర్ నాయత్వమే శ్రీరామ రక్ష అని నినదిస్తూ రజతోత్సవ మహా సభకు తరలివెళ్దామని ఆమె సూచించారు. పార్టీ రజతోత్సవ మహా సభ సందర్భంగా మహేశ్వరం నియోజవర్గాన్ని గులాబీమయం చేయాలనీ ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అధిగమిస్తూ సభ విజయవంతమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. సభను జయప్రదం చేయడానికి పార్టీ నాయకులు వారి వారి ప్రాంతాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సబితారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మాజీ ఎంపిపి జిల్లెల కృష్ణారెడ్డి, మీర్‌పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, పార్టీ సీనియర్ నేత, మలిదశ సీనియర్ ఉద్యమకారుడు సర్దార్ పుటం పురుషోత్తంరావు, భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, మాజీ ఎంపిటిసిలు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, సంరెడ్డి వెంకట్‌రెడ్డి, మురుకుంట్ల అరవింద్ శర్మ, అర్కల భూపాల్‌రెడ్డి, భీమిడి జంగారెడ్డి, యెల్చల సుదర్శన్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, గుండోజి రఘు నందనాచారి, ఎం.ఎ.రజాక్, లలితా జగన్, పాలపర్తి విజయలక్ష్మి, సుర్విలత శేఖర్‌గౌడ్, జమాల్‌పూర్ సునీత బాలరాజ్, పంతంగి మాధవి వెంకటేశ్వరరావు, ఉర్మిళారెడ్డి, సిల్వేరి సాంబశివ, అఫ్జల్, సంపెల్లి మహేందర్‌రావులతో పాటు బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, సరూర్‌నగర్, ఆర్‌కెపురం డివిజన్లు, పలువురు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** జాతీయ కాంగ్రెస్ తలపెట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి వారికి అవగాహన కల్పించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మంగళవారం గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, కార్పొరేషన్ పార్టీ ఇంఛార్జి బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అల్మాస్‌గూడ కమాన్ నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం వివిధ ప్రాంతాల గుండా సాగింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ పారిజాత, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పారిజాత మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ చూపిన అహింసా మార్గం, రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన విశేష కృషి, రాజ్యాంగం అందించిన సమానత్వం తదితర వాటిని గౌరవించాలని జాతీయ కాంగ్రెస్ జై బాపు,



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో అంబేద్కర్, గాంధీ చిత్రపటాలను ప్రదర్శిస్తున్న మాజీ మేయర్ పారిజాత, మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్ అనితారెడ్డి

జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వివరించారు. ఈ కార్యక్రమ ప్రజల్లోకి చేరవేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. ప్రస్తుత రాజకీయాల్లో కొన్ని శక్తులు రాజ్యాంగాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను అవమానపరుస్తున్నాయనీ ఈ నేపథ్యంలో ప్రజలంతా ఐక్యంగా నిలిచి కాంగ్రెస్ చేపట్టిన ఉద్యమానికి బాసటగా నిలవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, కందికట్ల కృష్ణారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, బాల్‌నింగని జంగయ్య, ఒగం బిక్షపతిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసమ్మ, అమృతానాయుడు, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, మల్గారి శ్రీధర్‌రెడ్డి, రమేష్‌గౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సేఫ్ నైబర్ హుడ్ అవార్డు అందుకున్న ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి



కమీషనర్ సి.వి.ఆనంద్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న ఇన్‌స్పెక్టర్ శేఖర్‌రెడ్డి

**సైదాబాద్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** హెచ్‌సిఎస్‌సి, హెచ్‌సిపిల ఆధ్వర్యంలో తాజ్ దక్కన్‌లో నిర్వహించిన స్త్రీ సమ్మిట్‌లో కాంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్ జి.శేఖర్‌రెడ్డి సేఫ్ నైబర్‌హుడ్ అవార్డును అందుకున్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

## పటేల్ కుంట చెరువులో గుర్రెపు డెక్కలను తొలగించాలని జెడ్‌సికి వినతి



జోనల్ కమీషనర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేకర్

**నాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్‌కు డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ వినతి పత్రాన్ని అందజేశారు. నాచారం డివిజన్లో ప్రధానంగా ఎండాకాలం అయినా కూడా పటేల్ కుంట చెరువులలో పెద్ద ఎత్తున గుర్రపు డెక్క నిలిచి ఉండడంతో విపరీతమైన దోమల సమస్యతో నాచారం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమీషనర్ హేమంత్ కేషవ్ పాటిల్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. చెరువులో గుర్రపు డెక్క తొలగించాలని కోరారు. అదేవిదంగా హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువుపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు పనిచేయడం లేదని ఫిర్యాదు చేయ డం జరిగింది. సమస్యలపై సానుకూలంగా జోనల్ క మిషనర్ స్పందించడ జరిగిందని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## భవానినగర్ కాలనీలో సిల్ట్ పనులు చేయించిన కార్పొరేటర్



భవానినగర్‌లో నాలలో సిల్ట్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**నాచారం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ కాలనీలోని నాలలో పేరుకు పోయిన సిల్ట్ పనులను మంగళవారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి చేయించారు. డివిజన్ పరిధిలో ఎక్కడైన డ్రేనేజీ సమస్య ఉంటే తమ దృష్టికి తసుకు రావాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, క్రాప్రా సర్కిల్, ఇంజనీరింగ్ అధికారులు డిఈ రూపా, ఏఈ. శ్రవంతి, స్థానిక కాలనీవాసులు ధర్మారెడ్డి, కోటేశ్వరి, రాపోలు శ్రీనివాస్, పోకల నిర్మల, ప్రదీప్ సాహు, పోకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బేటి



తన కుమార్తె వివాహానికి రావాలని సిఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** తన కుమార్తె పెళ్లికి రావాలని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు నగరంలో సిఎం రేవంత్‌రెడ్డిని కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లి పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన తన కుమార్తె పెళ్లి జరుగుతుందని, కుటుంబ సభ్యులతో కలిసి రావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి నీలంరెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే నేరాల నివారణ

### - ఎస్ఐ కోటేశ్వర్‌రావు



నేరాల గురించి కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ కోటేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమతుందని ఉప్పల్ ఎస్ఐ కోటేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం చిలుకానగర్ డివిజన్ బాలాజీ ఎన్‌క్లేవ్‌లో బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసులు, కాలనీ నేతల మధ్య అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ కాలనీలో చిన్న చిన్న దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా పెట్రోలింగ్ ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. గంజాయి తాగే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్ నేత బన్నాల ప్రవీణ్ మాట్లాడుతూ కాలనీలలో పోలీసుల నిఘా పెంచాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఒంకార్ సింగ్, పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.



శోభాయాత్రలో పాల్గొన్న మురళీధర్‌రావు, యప్పాల్‌గౌడ్, కార్పొరేటర్లు

## కొడుకును కోల్పోయిన దంపతులను ఓదార్చిన సబితా ఇంద్రారెడ్డి



కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీకి చెందిన సేతుమాధవ్ పెద్దకుమారుడు శ్రీరామ్ గుండెపోటుతో మరణించడంతో మృతుడి కుటుంబ సభ్యులను మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. వారు గత నెలలో అమెరికా నుండి హైదరాబాద్ వచ్చి కుటుంబసభ్యులతో కలసి కేరళ పర్యటనకు వెళ్లగా అక్కడ అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో శ్రీరామ్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, నాయకులు గొడుగు శ్రీనివాస్, కొంద్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మురళీధర్‌రెడ్డి, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, జగన్మోహన్ రెడ్డి, పుష్పలతరెడ్డి, జాహెద్, రమేష్‌కురమ, వల్లూరి రమేష్, మహేష్, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## రామంతాపూర్‌లో కాంగ్రెస్ నేతల సంవిధాన్ ర్యాలీ




రామంతాపూర్‌లో సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**రామంతాపూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ లక్ష్మినారాయణకాలనీలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి, కోఆర్డినేటర్ బజారు జగన్‌గౌడ్,డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, పసుల లుకాస్, తుమ్మల దేవిరెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్‌యాదవ్, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని, యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారాయన్నారు. అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ శాంతినగర్‌లోని పలు మీదుగా పలు కాలనీల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు సల్ల ప్రభాకర్‌రెడ్డి, సుంకు శేఖర్‌రెడ్డి, అలీం, ఖాజా, మౌలానా, సుధాకర్, నవీన్‌యాదవ్, గోవింద్, రాజేందర్‌రెడ్డి, వర్కల మధన్‌గౌడ్, నర్సింగ్, వెంకటేష్, జహంగీర్, మహేష్, రాఘవేంద్ర, హనుమంతు, బాకారం అరుణ్, అనిల్‌కుమార్, జనగామ రామకృష్ణ, రాంరెడ్డి, ఉప్పల్ డివిజన్ యూత్ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, నవీన్‌గౌడ్, బచ్చరామ్, కిషోర్, మమత, కవిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి పోటీలలో ఉప్పల్ విద్యార్థుల ప్రతిభ




అంబేద్కర్ జయంతి పోటీలలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న అద్యాపకులు

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఆన్‌లైన్ క్విజ్ పోటీలలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాస రచన, చిత్రలేఖనం, పాటల పోటీలు నిర్వహించారు. సమ సమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భగా జి.కల్యాణి, ఎండి. సనా, టి.నవ్యశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాదించినట్లు ప్రిన్సిపల్ డా.కె.విజయ్‌కుమార్ తెలిపారు. చిత్రలేఖనం పోటీలలో జి.స్నేహ, జి.మాధవి ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. అంబేద్కర్ పాటల పోటీలలో ఎం.గాత్రిని, విజయలక్ష్మి బహుమతులు సాధించారు. విజేతలకు విన్నర్ పబ్లికేషన్ నుంచి డా.ప్రసన్న హరికృష్ణల సహకారంతో పుస్తక బహుమతులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ జె.విశ్వనాద్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్.యమున, ఆర్.చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, కె.అరుణ, పర్వీన్, జి.మమత, జి.శ్రీదేవి, భాగ్యరేఖ, షకీలా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహనాడు అధ్యక్షునిగా మహేందర్ ఎన్నిక



అల్లిబిల్లి మహేందర్‌కి నియామక పత్రం అందజేస్తున్న నిర్వాహకులు దృశ్యం.

**ఉప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :** జాతీయ మాల మహానాడు గ్రేటర్ అధ్యక్షునిగా డా.అల్లిబిల్లి మహేందర్ నియమితులైయ్యారు. ఈ మేరకు జాతీయ మాలమహానాడు నేతలు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, వర్కింగ్ ప్రసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్, పూలే ఆశయాలతో ముందుకు వెళుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అధ్యక్షుడు పిల్లి సుధాకర్, సభ్యులు కొంగరి రామచంద్రం, జరుకు సుదర్శన్,అల్లూరి తామస్, రాజు, దామోదర్, షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షుడు కొంద్రు రాములు,పడిగం రామనర్సయ్య,పురుషోత్తమ్, కృష్ణ, అంజనేయులు, సుందర్, శ్రీనివాస్, కనకరాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. లిటీలు, మహేశ్వరం, కందుకూరు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.